“విశ్వాసము యొక్క సరైన మార్గాన్ని ఖచ్చితంగా అనుసరించండి; మరియు దానిపై స్థిరంగా, సాధ్యమైనంత దగ్గరగా ఉండండి. బాగా గుర్తుంచుకోండి, (తీర్పు దినము నాడు) మీలో ఎవరూ కేవలం తన ఆచరణల ఆధారంగా రక్షించబడడు.” దానికి వారు ఇలా అన్నారు: “ఓ రసూలుల్లాహ్! మీరు కూడానా?” దానిని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం “అవును నేను కూడా, అల్లాహ్ తన కారుణ్యము మరియు అనుగ్రహముతో నన్ను కప్పివేస్తే తప్ప” అన్నారు.”

అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “విశ్వాసము యొక్క సరైన మార్గాన్ని ఖచ్చితంగా అనుసరించండి; మరియు దానిపై స్థిరంగా, సాధ్యమైనంత దగ్గరగా ఉండండి. బాగా గుర్తుంచుకోండి, (తీర్పు దినము నాడు) మీలో ఎవరూ కేవలం తన ఆచరణల ఆధారంగా రక్షించబడడు.” దానికి వారు ఇలా అన్నారు: “ఓ రసూలుల్లాహ్! మీరు కూడానా?” దానిని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం “అవును నేను కూడా, అల్లాహ్ తన కారుణ్యము మరియు అనుగ్రహముతో నన్ను కప్పివేస్తే తప్ప” అన్నారు.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహాబాలకు ఈ విధంగా హితబోధ చేసినారు: తమ శక్తి సామర్థ్యాల మేరకు - అల్లాహ్ పట్ల నిజాయితీతో, ఆయన పట్ల భయభక్తులు కలిగి ఉండి, సున్నత్ ను అనుసరిస్తూ సదాచరణలు చేయాలని, ఆచరణలలో హద్దుమీరడం గానీ, లేదా నిర్లక్ష్యం గానీ ఉండరాదని, వాటి ద్వారా నిర్దేశించబడిన మంచిని సాధించే సంకల్పముతో ఆచరించాలని, ఆ విధంగా వారి ఆచరణలు అల్లాహ్ వద్ద ఆమోదయోగ్యం కాగలవని, అల్లాహ్ యొక్క కరుణ, ఆయన అనుగ్రహం వారిపై అవతరించడానికి కారణం అవుతుందని హితబోధ చేసినారు. తరువాత వారికి మీలో ఎవరూ కేవలం తమ ఆచరణల ఆధారంగా (తీర్పుదినమునాడు) రక్షించబడరని, అందుకు అల్లాహ్ యొక్క కరుణ, అనుగ్రహం కూడా అవసరమని తెలియజేసినారు. సహాబాలు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను “మీరు కూడా రక్షించబడరా ఓ రసూలుల్లాహ్! మీ ఆచరణలు ఎంతో ఉత్తమమైనవి అయినప్పటికీ?” అని ప్రశ్నించారు. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “అవును, నేను కూడా, అల్లాహ్ యొక్క కరుణ, ఆయన అనుగ్రహం నన్ను కప్పివేస్తే తప్ప.”

http://www.sunnah.global/hadeeth/te/show/3469